# మూగవోయిన మురళి


*ప్రేమైక జీవుల లోకం వేరు. హృదయాలు కలిసినప్పుడు భాషతో నిమిత్తమేమీ లేదు. అది వారికి చాలు. కాని ప్రపంచం, అందునా వారికి సన్నిహితమైన ప్రపంచం మాత్రం దానిని ఎన్నడూ సహించదు.*

---

**దూరంగా** కొండచరియల్లోనుండి చీల్చుకొని పిల్లగాలిలో తేలుతూ, మురళీరవము మృదువుగా, మంజుల మనోహరంగా మనస్సు నూరిస్తూ విమల కింపైన సొంపుతో ఆ ప్రదేశాన్నంతటినీ ఆవరించింది. యావజ్జీవరాసులు స్తంభీభూతులై నిశ్చల తనువుతో, నిర్మల హృదయాలతో ఆ మధురస్వరాన్ని ఆలకించసాగాయి. సాయం సంధ్యాసమయము. ప్రకృతికూడ ఆ మంజుల రవాని కనుగుణంగా వివిధరూపాలు దాల్చుతూఉంది. ఆ మధుర గానరసాన్ని తనుకూడ ఆలకించడానికా అన్నట్లు మింట నిండు జాబిల్లి మెరుస్తున్నాడు. పవనకుమారునితో సయ్యాటలాడుతూ తేలివచ్చే ఆ మధురనాదానికి సమంగా గరికకన్నెలు నృత్యం చేస్తుంటే, చెట్లఆకులు తాళం వేయసాగాయి. చుక్కలరేడు హుషారుగా పరుగుపరుగునవస్తున్నాడు. అంతకన్నా ముందుగా చేరుకోవాలనేమో ఎవరో అతివేగంగా, ఆ వేణునాదముద్భవిస్తున్న చోటికి వస్తున్నారు. ఎవరో కాదు. జగన్మోహనుని పిల్లనగ్రోవి రవళికి సమ్మోహితురాలై అతన్ని చేరుకుందామని మనోవేగంతో వస్తున్న అనురాగ రాధ; అనూరాధ.

అనూరాధ కాలేజీ 'ఎక్స్‌కర్షన్' బృందంతో అచ్చటిప్రకృతి దృశ్యాలను చూడడానికి వచ్చింది. వేణువాదం వింటే తన్ను తాను మరిచిపోతుంది.

ధనుస్సు



ప్రకృతి దృశ్యాలు తిలకిస్తూ తనవారిని వదిలి దారితప్పిన ఆమెకు మంజుల మురళీనాదము వెలుగుబాటై దారి చూపిస్తోంది. ఏదో మహత్తరశక్తి బంధించి తీసుకుపోతూంది. ఆ చిలిపి మురళి ఒకసారి దూరంగా, మరొకసారి దగ్గరగా వినిపిస్తోంది. నాగస్వరమధువునుగ్రోలి మత్తెక్కి విహరించే పన్నగేంద్రుడులా ఆ మురళీరవమే దిక్కున వినిపిస్తే ఆ దిక్కుకు పరుగెడుతూంది. అలా పయనిస్తూ ఆ పర్వత సానువులను భేదించుకువస్తున్న ఆ నాద సామీప్యానికి చేరుకుంది. రేరాజుకూడా పందెం వేసినట్లు మింటపై పైకివస్తున్నాడు. కాని రాధదే పైచేయి. మురళీ సామీప్యాన్ని చేరడానికి రాధకుకాక ఇంకెవరికి అర్హత ఉంది? సమీపించిన కొలది వేణునాదం మరింత సమ్మోహనంగా ఉంది. ఉత్తేజపూర్వకంగా ఆహ్వానిస్తోంది.

అనూరాధ ఒక కుటీరము చేరింది. ఆ ప్రదేశమంతటా మనోహరంగా, ఏదో తెలియని దివ్యానుభూతి వ్యాపిస్తోంది. అక్కడ ఒక వటవృక్షచ్ఛాయను ఉన్నాడొక వ్యక్తి. అతని అధరాలు వాయువును పూరిస్తుంటే, వేణువు అమరగానాన్ని ఆలాపిస్తోంది. ఆ గానరసంలోని అమరత్వ ప్రాప్తికి అనూరాధ అప్పటికి వచ్చింది. ఆవేశాన్ని ఆపుకోలేక ఆ వ్యక్తిపాదాలపై వ్రాలింది. అతని చేతిలోని వేణువు మూగవోయింది. అత డులిక్కిపడి చూస్తే పాదాలపై మహావృక్షాన్ని ఆధారం చేసుకొనడానికి పాకి వచ్చే లతలా ఒక స్త్రీవ్యక్తి గోచరించింది. ఆమెను రెండు చేతులతో లేవనెత్తి ఏదో చెప్పబోయాడు. కాని అతని అశక్తత అతన్ని వెక్కిరించింది.

అతడు మూగవాడు. పితామహుని ఆగ్రహానికి గురియైన ఒకానొక అభాగ్యుడు. కాని పితామహి అనుగ్రహాన్ని సంపాదించి ధన్యుడయ్యాడు. సృష్టికర్త అతన్ని సృజిస్తూనే వాగబంధం చేశాడు. కాని గానకళారూపిణి కరుణించి అనుగ్రహించింది. తన భావాలు, ఆవేశాలు జగన్మోహనుడు, గోపికా మానసచోరుడైన నందబాలుని ప్రియబాంధవియైన వేణువుద్వారా వెలువరించే అవకాశం కలిగించింది.

అత డీ లోకములో అడుగుపెట్టుతూనే అన్నిటికీ దూరమయ్యాడు. ప్రకృతియే అతని తల్లి. చెట్లు చేమలు పశుపక్షులే అతని సన్నిహిత బంధువులు. ప్రకృతిమాత ఒడిలోనే పెరిగి పెద్దవాడయ్యాడు. ఆమె ఛాయల్లోనే ఒక విశిష్ట మానవు డయ్యాడు. అచ్చటి సమస్త జీవరాశి అతనికి తలఒగ్గుతుంది. ఆ కొండ లోయల్లో నివసించే కోయదొరల కాతడు దైవ స్వరూపుడు. అతని వేణునాద నిర్దేశం ప్రకారమే వారి పనులు సాగుతాయి. వా రాతనికి నిత్యం పళ్ళు ఫలాలు సమర్పించుకుంటారు. 'వెన్నదొర' అని భక్తితోను, ప్రేమతోను పిలుచుకుంటారు. త్రిసంధ్యల్లోనూ వెన్నదొర తన పిల్లనగ్రోవితో నాదబ్రహ్మోపాసన చేస్తాడు. కోయగూడెమంతా నాదం చెవి సోకగానే లేస్తుంది. మరల ఆ నాదంతోనే నిద్రిస్తుంది.

వెన్నదొర ప్రతి పౌర్ణమినాడు ద్విగుణీకృతోత్సాహంతో వేణుగానం చేస్తాడు. శరత్కాల పున్నమ లాతని పాలిటి పండుగ దినాలు. ఆ పున్నమలే కోయదొరలకుకూడా పండుగలు. ఆ నాదమే వారి జీవం. ఆ రాగమే వారి ప్రాణం. ఆ మంజుల రవమే వారి ఆశాజ్యోతి. అదే వారి ఇలవేల్పు. ఆ మహత్తర నాదానికి కారణభూతుడైన వెన్నదొర వారికి వందనీయుడు.

ఆనాడు సాయం సంధ్యలో వెన్నదొర మనోహరమైన రాగాన్ని ఆలాపించాడు. అదే అనూరాధను సమ్మోహనపరిచి తీసుకువచ్చి అతని పాదాలపై వ్రాలేటట్టు చేసింది. వెన్నదొర ఆమెను లేవనెత్తి కుటీరములోనికి తీసుకెళ్ళి జింకచర్మముతెచ్చి పరిచాడు. పుట్టతేనె, పళ్ళు తెచ్చి తీసుకోమని సంజ్ఞ చేశాడు. అనూరాధ ఆ సంజ్ఞను ఆజ్ఞగా భావించిందో, కోరికగా తలచిందో, లేక అతిథిసత్కారమని తలచి అంగీకరించిందో తెలియదు. కాని అతడు సమర్పించిన వాటిని తీసుకొంది. అత డామెకేసి సంతృప్తిగా చూశాడు. ఏవో మూగసంజ్ఞలు చేశాడు. అనూరాధ కేమీ అర్థం కాలేదు. వెన్నదొరకను కొలకుల్లోనుండి గంగాదేవి తొంగిచూసింది. అతడు చప్పట్లు చరిచాడు. కోయదొర ఒక డొక గెంతులో అతని ముందు వ్రాలాడు. వెన్నదొర కోయదొర కేవో సంజ్ఞలుచేశాడు. ఆ కోయదొర అనూరాధకేసి తిరిగి "ఏఊరు? ఎక్కడినుంచి వచ్చావు?" అని అడిగాడు.

"వేణునాదమయమైన విశ్వం నా ఊరు. అలా కొండచరియల్లో కొచ్చాను. ఏదో సమ్మోహన శక్తి నన్ను ఇక్కడికి తీసుకొచ్చింది. ఇక ఈచోటు విడగల శక్తి నాలో లేదు" అంది అనూరాధ.

"మరి మీవాళ్ళేమనుకుంటారో?"

"నాకు నావాళ్ళెవరూ లేరు. మురళీమోహను డొక్కడే నా ఆప్త బంధువు."

"కాని, ఇది అడవి. ప్రమాదమైన స్థలం."

"నా మురళీమోహనుని సమక్షంలో నా కేవిధమైన అపకారం జరగదు."

ఆ కోయదొర వెన్నదొరకేసి చూశాడు. వారిద్దరూ ఏదో మూగభాష భాషించారు. ఆ కోయదొర తన బొడ్డులోనుండి చురకత్తి తీసి అనూరాధ పాదాలపై తన గుండెల దగ్గర రక్తం ఓడ్చాడు. వెన్నదొరకేసి చూశాడు. కనులలో దృఢత్వము కన్పింపజేస్తూ, వెన్నదొర ఆదరంగా చూశాడు తన అనుచరునికేసి.

ఆ కోయదొరపేరు సింగందొర. వెన్నదొర సన్నిహిత అనుచరుడు. వెన్నదొర సాక్షాత్తూ వెన్నదొంగ అనే అతని నమ్మకం. సింహాలుకూడా అతన్ని చూస్తే దడుస్తాయి. కోయలందరికి అతనంటే భయభక్తులు ఉన్నాయి. వెన్నదొర మీద ఈగ వ్రాలనీయడు. వెన్నదొర అనూరాధ


ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక
చందాదారులకు
విజ్ఞప్తి!

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కొరకు చందా పంపేవారు ఈ దిగువ పేర్కొన్న అంశాలు పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నాము:

1. చందా పంపేటప్పుడు మని ఆర్డర్ కూపనులో కాని, ఉత్తరంలో కాని తమకు ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక పంపాలని స్పష్టంగా వ్రాయాలి.

2. పాత చందాదారులు తమ చందా సంఖ్య ఉదాహరించాలి.

3. ఎంతకాలం పంపవలసినది స్పష్టంగా వ్రాయాలి.

4. గ్రామం పేరు, పోస్ట్ ఆఫీసు, ఏఊరుమీదుగా పంపవలసినది (అవసరమైన సందర్భాలలో), తాలూకా, జిల్లా మున్నగు వివరాలు అన్నీ స్పష్టంగా వ్రాయాలి.

5. చందా మొత్తం 'మేనేజర్, ఆంధ్రప్రభ లిమిటెడ్, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్' చిరునామాకు పంపాలి.

సాలు చందా 13 రూ.
6 నెలలకు రు. 6-50 న.పై.
3 నెలలకు రు. 3-25 న.పై.

సదా చందాదారుల సహకారం అర్థిస్తున్నాము.

మేనేజరు.



## మంచి పుస్తకాలు

*జీవిత రహస్యాలు*:- మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు:- ...... రూ 3-50.
*యువతి*:- స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు...... రూ 3-50.
*సంతానము*:- గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు...... రూ. 3-50.
*ఉమ్మక రహస్యాలు*:- వ్యాపారంలో లక్షలు సంపాదించే అనేక కొత్తదారులు. రూ. 6-00
*ఉద్యోగదర్శిని*:- మనదేశంలోని అన్నిరకాల ఉద్యోగాలు, అర్హతలు, పొందే మార్గాలు.రూ 5-00
*ఆత్మజ్ఞానము*:- శరీరానంతరం ఆత్మను గురించిన నవీన శాస్త్ర పరిశోధనలు. రూ 2-50.
పోస్టు ఖర్చులుచితం. క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి.పి. పోస్టుద్వారా మీయింటికి పంపబడును.

దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్ర

దృఢవిశ్వాసం ఎరిగి ఆమె రక్షణభారం సింగందొర కప్పగించాడు. సింగందొర దానిని శిరసా వహించాడు.

ఆనాటినుండి వెన్నదొర వేణువు అనూరాధోపాసన చేయసాగింది. వివిధగతుల్లో విచిత్ర పథాల్లో విహరింపసాగింది. వెన్నదొర బాలమురళీమోహనుడై, రాధామానసచోరుడై మాధవుడయ్యాడు. అనూరాధ రాధికై వెన్నదొర వేణుగానంలో తన్మయురాలై వివిధ గతుల్లో నర్తించసాగింది. తన శరీరాన్ని విలాసంగా విహరింపజేసింది. అనూరాధ అంగవిన్యాసంలో వెన్నదొర వేణునాదం మనోహర మార్దవాన్ని పొందింది. ఎల్లప్పుడూ విశ్వమంతా వారి ఆటపాటలకై ఎదురుచూచేది. ప్రకృతిమాత తన కన్నబిడ్డల ఆటపాటలను అరమోడ్పు కన్నులతో అవలోకించి వింత వింత అనుభూతులను పొందేది. తన మాతృత్వము సాఫల్యము పొందినదని గర్వపడేది. ఏనాడైనా వారి ఆటపాటలు మందంగా ఉంటే ఉత్తేజపడి ఆవేదన పడిపోయేది. వారితోపాటు తనుకూడ బాధపడేది. వారే విధంగాఉంటే, ఉల్లాసంగా, ఉత్తేజంగా ఉంటారో ఆవిధంగానే తన శక్తులు ప్రవర్తించేటట్లు ఆజ్ఞాపించేది.

ప్రకృతిమాత ఆస్థానగాయని అయిన కోయిల వారి ఆటపాటల కనుగుణంగా గానాలాపన చేసేది. ఋతువులు విశ్వమోహనంగా వింతరంగులను దాల్చేవి. వెన్నదొర, అనూరాధలు నాదనాట్యోపాసనలతో ఉత్తేజితులై ప్రకృతిమాత ఒడిలో ఆడుకునే వారు. సింగందొర వారిని వేయికన్నులతో కనిపెట్టుకొని ఉండేవాడు. కోయదొరలకు వెన్నదొర దర్శనమే కరువయింది. అది వారి ఆహ్లాదాని కశనిపాతమయింది. దొరలకందరికి అనూరాధమీద తీరని ఆగ్రహం కలిగింది.


కోయదొరలంతా సమావేశమయ్యారు. వెన్నదొర దర్శనార్థమై మార్గా లాలోచించారు. ఎన్నివిధాల ప్రయత్నించినా వారికి అనూరాధ ఒక చెలియలికట్టలా తోచింది. వెన్నదొరను కలుసుకోవాలంటే ఆ చెలియలికట్టను భేదించడమే మార్గమని తోచింది వారికి. ఆ కార్యాన్ని నిర్వహించగల సమర్థు లెవరా అని ఆలోచించారు. ఏ ఒక్కరికీ ధైర్యం చాలలేదు. అనూరాధను మట్టుపెట్టాలంటే సామాన్యవిషయం కాదు. సింగందొర కొదమసింగంలా వారికి అడ్డుతగులుతాడు. కాని ఏమయినా వెన్నదొర వారి వాడవ్వాలి. అందుకు సింగందొరను సంహరించడానికైనా వెనుదీయరాదని నిశ్చయించుకొన్నారు. పెద్దదొర, చిన్నదొర అది తమ విధిగా భావించారు. కార్యసాధనకు ముహూర్తం అమావాశ్యనాడు పెట్టారు. సింగందొరకు తెలియకుండా కట్టుదిట్టం చేసుకున్నారు. కాని ఆ సంగతి సింగందొరకు తెలియకుండా ఉండలేదు. "హాయ్! నా దేవత ప్రాణానికి నా ప్రాణమే అడ్డు" అని శపథం పట్టాడు సింగందొర.

# మూగవోయిన మురళి

అమావాశ్య వచ్చింది. అంధకారమంతటా వ్యాపించింది. కన్ను పొడుచుకున్నా కానరాని కటిక చీకటి. ఆనాడు సింగందొర అనుక్షణమూ తన దేవతల నిద్దరినీ కనిపెడుతూనే ఉన్నాడు. చీకటి పడుతూనే అనూరాధ వెన్నదొరలు కుటీరం ప్రవేశించారు. సింగందొర వారికి కావలసినవన్నీ సమకూర్చాడు. వారు నిద్రకు ఉపక్రమించగానే కుటీరాన్ని అన్నివైపులా బంధించి చేత బరిసె పట్టి పహరా తిరగసాగాడు.

అర్ధరాత్రయినది. పెద్దదొర, చిన్నదొర అతి జాగ్రత్తగా కుటీర ప్రాంతం చేరుకున్నారు. కాని వారక్కడ దృశ్యం చూడగానే గుండెలు పిచపిచలాడాయి. సింగందొర చేత బరిసె ధరించి సాక్షాత్కాల భైరవుడులా కాపలా కాస్తున్నాడు. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా వారిద్దరూ ఆ బరిసెకు ఆహుతి కాక తప్పదు. పెద్దదొర, చిన్నదొర ఆలోచించారు. ఎంతసేపు వేచిఉన్నా సింగందొర రెప్పవాల్చకుండా, విరామంలేకుండా పారా ఇస్తున్నాడు. కాలం గడిచిపోతూంది. సమయం దాటితే తమ శ్రమ అంతా వృథా అవుతుంది. ఒకటే మార్గం— సింగందొర దృష్టి తప్పించాలి. అది సాధ్యంకాదు. అయినా ప్రయత్నిద్దా మనుకొన్నా రిద్దరూ. చిన్నదొర కుటీరం వెనక్కు వెళ్లాడు.

సింగందొర పారా ఇస్తున్నాడు. దూరంగా ఏదో చప్పుడు వినిపించింది. అది రానురాను



గొర్రెల కాపరి

చిత్రం—హనుమాన్ సూరి (హైదరాబాదు)

దగ్గరవుతూ ఉంది. కుటీరప్రాంతంవెనుక ఆగిపోయింది. "ఏమిటి"దని కుటీరం వెనక్కు వెళ్లాడు. చెట్టుచాటున ఎవరో ఉన్నట్టు అనుమానంవేసింది. "ఎవరది?" అని బిగ్గరగా కేకవేశాడు. ఎవరో పరుగెడుతున్న శబ్దం అయింది. ఆ శబ్దము వచ్చినవైపు తన బరిసె విసిరాడు. అబ్బా! అని కేక వినిపించింది. ఒక్క ఉదుటున అక్కడకు వెళ్లాడు. అక్కడేమీ కనిపించలేదు. తన బరిసెకూడాలేదు. ఏమయిందా అని చుట్టూ వెతుకుతూంటే తలమీద ఏదో బలంగా తగిలింది. బోర్లపడ్డాడు. లేచేసరికి ఎదురుగుండా చిన్నదొర బరిసె గుండెలకానించి నిలబడ్డాడు. ఏమాత్రం కదిలినా ప్రమాదం. సింగందొర తెలివిగా కాలితో బరిసె తన్నాడు. చిన్నదొర పట్టుతప్పింది. వెంటనే చిన్నదొరమీదికి దూకి మొలనున్న చురకత్తితో కసిదీరా పొడిచాడు సింగందొర. వెంటనే బరిసె తీసుకొని కుటీరం దగ్గరకు పరుగెత్తాడు. అక్కడ దృశ్యంచూస్తే స్తంభీభూతుడయ్యాడు.

కుటీరం తలుపు తెరిచి ఉంది. వెన్నదొర మత్తుగా పడి ఉన్నాడు. అనూరాధ లేదు. సింగందొరకు ఒళ్లు తెలియలేదు. పిచ్చిగా కొండ అంచులకేసి పరుగెత్తాడు. ఎక్కడో లీలగా ఎవరో పరుగెడుతున్న శబ్దమయింది. శక్తిఅంతా కూడదీసుకొని ఆ శబ్దంవచ్చినవైపుకు దూసుకుపోయాడు. అప్పటికే పెద్దదొర కొండ అంచుకుచేరాడు. అనూరాధను రెండు చేతులాపట్టి విసరబోతున్నాడు. "ఏయ్ ఆగు" అంటూ తన చేతనున్న బరిసె విసిరాడు సింగందొర. "అమ్మా" అంటూ పెద్దదొర కొండఅంచునుండి జారిపోయాడు. అతనితోటే అనూరాధకూడా జారిపోయింది. సింగందొర ఆదృశ్యం చూడలేక పోయాడు. శోకం కట్టలు తెగింది. ఆవేశం, ఉద్రేకం అవధులు దాటాయి. "నా దేవతనుచంపి, నా దేవరకు ద్రోహం తలపెట్టిన ఆ కోయగూడెం తగులబెట్టకపోతే తాను సింగందొర కాన"ని శపథం పట్టాడు.

సింగందొర అన్నంతపనీ చేశాడు. అతని ఒంట్లో సత్తా అయిపోయింది. ఒళ్లంతా గాయాలుపడింది. ఆలాగేదేకుకుంటూ కుటీరంలో ప్రవేశించాడు. దొర ఇంకా లేవలేదు. "దొరా" అని ఏడుస్తూ కాళ్లమీద పడ్డాడు. వెన్నదొర ఉలిక్కిపడి లేచాడు. సింగందొరను చూచి విభ్రాంతుడయ్యాడు. సింగందొర జరిగినదంతా చెప్పి "దొరా, నా దేవతను దక్కించుకోలేకపోయాను. నా తల్లిని రక్షించుకోలేకపోయాను. నన్ను క్షమించు" అంటూ కన్నుమూశాడు. వెన్నదొర చేతిలోని వేణువు జారిపోయింది. అనూరాధకొరకు అతని ఆత్మ అనంతవాయువుల్లో ప్రయాణం చేస్తూంది.

ప్రకృతిమాత ముఖం పుత్రశోకంతోను, సింగందొర అరుణరక్తంతోను, కోయగూడెపు మంటలతోను ఎర్రవారింది. ★